# నలభయ్యోపడిం

కె. రామలక్ష్మి



పార్వతికి అది నలభై రెండో పుట్టినరో .
హాయిగా 'ఈవ్స్'లో కుర్చీలో జే డి
కళ్ళు మూసుకుని వుంది పార్వతి. ముఖ
తెల్లని తొడుగు తొడిగినట్టు రీటా మా
పూసి వేసింది. కళ్ళమీద తడపిన చ ని
దూది. ప్రాణం హాయిగా అనిపిం ది
పార్వతికి. ఇంట్లో హాయిగా ఏ బూర్లో లి
హారో చేస్తూ వంటింటిలో సతమతమవ హా
వుండవలసిన సైమది. పదకొండు దాటి . కాస్సే
పంటే పన్నెండు అయిపోతుంది కూడా. పార్వతికి
తన ముఖం అందంగా అప్పుడే విడి న పువ్వు
లాగానో, అర విడిచిన మొగ్గలాగానో ప కడిగిన
ముత్యంలాగో-వుండాలన్న కోరిక గా మవడమే
కాదు; కాలు నిలువ నీయకుండ చేసిందా ాట.

ఈ ఆతురతకి కారణం ఏమిటి? ఉద ం జరిగిన
సంభాషణల సారాంశం కాదు పార్వతి జ్ఞాపకం
వ త్త-కృష్ణమూర్తి అన్న ప్రతిమాటా, ని వెనుక
నున్న వింతా, ఆశ్చర్యం—అన్నీ జ్ఞాపకానికి
వచ్చాయి. అంత టిప్‌లో ముంచిన దూదికింద
ఒదిగి వాలిన రెప్పల చివర్ల కొ త్త ప డింది—
తల్చుకునే వరకే: "నేను ఈవ్స్‌కి డుతున్నా.
ముఖం చేయించుకొస్తా" నంది. "చేయించు
కొస్తావా?" కాఫీ అందుకుంటూ కొంటె పార్వతి
ముఖంలోకి చూశాడు కృష్ణమూర్తి. " ఎందు
కంత ఆశ్చర్యం? చాలా మంది ఆడవ ళ్ళ వారం
వారం చేయించుకొంటారు. అయినా ట్లో అంత
వింతేముందీ!" అంది. కొ త్త ఉడు మో త్తనం
ధ్వనించిందామె కంఠ స్వరంలో. " యినా నా
పుట్టినరోజు కదా? నాయిష్టం వచ్చినట్టు డ
పాలని" కాళీ కప్పు కోపం ఆగక డా
వంటింట్లోకి నడిచింది పార్వతి. వంటి ట్లో
గిన్నెలు వెతుకుతున్న నానిగాడిని చ స్తే
ఒళ్ళు మండింది పార్వతికి. అం హా
ఇంతే. తనేం తిందని అడగరు. ఏ నేం
వండిందని చూస్తారు! ఒళ్లుమండినా నోరు మెదపలేదాపూట పార్వతి.

"మమ్మీ ఏం స్పెషల్ చేశావోనని చూ స్తున్నా....నాకీరోజు"

"తెలుసు సెలవు కూడా కదూ!" అంది.

"కరెక్ట్! మమ్మీ పాయిసం చేశావా!"

అంత కోపంలోనూ నవ్వొచ్చింది—పార్వతికి. 'వెధవ! నాకిష్టమైంది కాదు! వాడికిష్టమైనది చేయాలి!' అనుకుంది.

"ఈ పూట నేనేం చేయడం లేదు నానీ, బాబీ నువ్వు హాయిగా పోయి క్రికెట్ ఆడుకొండి. బేబీకి స్కూలుంది — పోతుంది"

అంటూ త్వరత్వరగా వంటిల్లు సర్దే పనం ప్రారంభించింది పార్వతి.

ముఖం మూరెడు చేసుకుని వంటిల్లు దాటి పోతున్న కొడుకుని చూసి ఎందుకో మనసులో ఓమూల ఉసూరుమంది పార్వతికి. అయినా మనస్సుని కొత్త గట్టిగా అదిమిపట్టి నోరు మూయించింది. వెధవలు! ఇంతింత చేసి వుంచి ప్రాణాలు తీసినంత కాలం పట్టదు ఎదిగి రెక్కలు విప్పి హాయిగా ఎగిరి పోడానికి. 'మమ్మీ! మమ్మీ!' అని ప్రాణాలు తోడేసే వాళ్ళిప్పుడు కంటికి కనబడ్డమే అరుదు. ఏవో వరదాలు వాళ్ళవి! ఎవరి స్నేహితులు వాళ్ళకి. పదేళ్లు పూర్తిగా నిండని చిట్టి మరలు 'నీకు తెలియదు!' అనేస్తుంది!

వంటిల్లు సర్దుతూ ఆలోచనలో పడింది పార్వతి. హాల్లో తండ్రీ కొడుకులు ముచ్చటించు కొంటున్నారు 'మమ్మీకిపూట ఏమైంది డాడీ? పుట్టినరోజు స్పెషల్స్ లేవు. వంటిల్లు సర్దేస్తోంది. మాకాలా కూతుర్ని పంపి ఈ పూట వంటలేదని వంపేసింది!' నానిగాడు తాతా పెద్ద మనిషిలాగా తండ్రితో చర్చిస్తున్నాడు. వాడు అప్పుడే తండ్రి భుజాలు దాటాడు.

"ఏం లేదు నానీ! మమ్మీ మూడ్ అలా వుందీ పూట! లెట్ హెర్ హేవ్ హెర్ వే!" చాలా తేలికగా అంటూ పేపర్లో ముఖం దూర్చేశాడు కృష్ణమూర్తి.

పార్వతి హాండ్ బాగ్ తీసుకుని జోళ్ళు తొడుక్కుంటూ వుంటే 'నే దింపిరానా?' అడిగాడు కృష్ణమూర్తి. "ఎందుకూ టైమ్ వేస్టు! అక్కడ చాలా లేటవుతుంది. మీ మగ వాళ్ళకి విసుగొస్తుంది. టాక్సీలు దొరుకు తాయి యీజీగా" అంటూ ఇల్లు దాటింది పార్వతి.

టాక్సీలో జేరబడి కూర్చున్న పార్వతికి-తన పంతానికి కాస్త ఆశ్చర్యం వేసింది. 'సాధారణంగా మగాళ్ళ మాటలిలాగే వుంటాయి. వాటికింత హంగామా దేనికీ!' అనుకుంది. 'ముఖం చేయించుకుంటావా అన్న మాటకి కాదీ పంతం. ఆ ఉదయం పూట కాఫీ కలపడానికి లేస్తూండగానే కళ్ళ పడేటట్టు పెట్టిన పుట్టినరోజు కానుక. చక్కగా రిబ్బను కట్టి—పై కార్డుమీద బేబీతో సహా అంతా సంతకాలుపెట్టి కంటి కెదురుగా పెట్టారు!

కాఫీ కలుపుతూనే పాకెట్ కేసి చూపింది. చదరంగా కొస్త పెద్దదిగా వుంది. 'బహుశ నేనడిగిన బాలమురళి రామదాసు కీర్తనలా!' చిన్న సంతోషపు అలతలెత్తబోయి ఆగింది- ఏ లాంగ్‌ప్లే రికార్డో నానిగాడికి నచ్చినదై వుంటుందన్న అనుమానంతో 'ఛ. నాపుట్టిన రోజున నాక్కావలపినదీ కోరుకున్నదీ ఇస్తారుగాని వాళ్ళకి నచ్చినదా' ఇస్తారు అన్న వూహతో చేతులు కొంగున తుడుచుకుని ఆత్రంగా పాకెట్ విప్పింది. కొత్తగా మహిళల కోసం వస్తున్న ఓ పత్రికలో యీమధ్య ప్రకటించిన—పెనం!! అడుగున రాగి, పైన యినుం వుండి మాడకుండా త్వరగా వేడెక్కి గృహిణులకు సులభంగా సౌకర్యంగా వుంటుందంటూ—తెగ పొగిడాడు- అవును—ప్రకటనల్లో పొగడక — తెగుడుతారా ఏమిటి? పార్వతికి మనస్సు ఉసూరుమంది. ఏదోలా అయిపోయింది.

'కొందరాడువారుంటారు. వారికి భర్తలు ప్రేమగా 'ఛానెల్ 5'కానుకగా ఇస్తారు. 'ఇంటిమేట్' (ఇంపోర్టెడ్ ది!) ముద్దుగా తెచ్చి అందిస్తారు. కాని కొందరుంటారు—వాళ్ళకి 'దళసరి పెనాలే' ఇస్తారు బహుమతిగా!' కసిగా అనుకుంది పార్వతి. నిజమే.

With Best Compliments of :

R. R. BROKERS

8, KONDI CHETTY STREET,
MADRAS-600 001.

Grams : "NEGOTIATE" Phone : 21079 Res. : 443138, 441576

EXPORT & IMPORT INTERMEDIARIES
HPS — EDIBLE OILS & SEEDS, — CAKES,
EXTRACTIONS — FEEDS FEED RAW MATERIALS
NON EDIBLE OILS AND SEEDS — FATS & FATTY ACIDS
SOAP MATERIALS & GENERAL PRODUCE

బాలారోజుల నుంచీ కొత్త పెనం కొ ాలను కుంటూంది. పత్రికలో చూపిన దాన్ని గురించి చర్చించుకున్నారు కూడా. కా....' పార్వతి మనస్సులో ఎక్కడో ముస తనం లాంటిది తలెత్తి నట్టయింది. వును 'ఛానెల్ 5'లు పుచ్చుకునే ఆడాళ్ళు రు. నాలాంటి వాళ్ళు ఇలా పెనాల పైపే!' అను కుంటూ పెట్టి పక్కకు పారేసి పెనాన్ని గోడకి తగిల్చింది.

అప్పటినుంచి పార్వతి మూడ్ పాడయి పోయింది. అప్పటినుంచి పార్వతికి అప్పు డప్పుడు తను అక్కడకూడా చదివిన వ్యాసాలు. చూపిన ప్రకటనలు మోడల్స్ అన్ని జ్ఞాపకం రాసాగాయి. 'వయసుకు మించిన ముసలితనమా! పారదోలండి' అను కుంది. తక్షణం వేసుకున్న పథకం మానేసి మీ ఇష్టం వచ్చినట్టు—చేసుకోండి. నేను నేను యూవ్స్‌కి పోతాననుకుంది. అవును. తనరూపం మారాలి. తన అలంకరణంతా మారిపోవాలి. మనస్సులోకి ప్రవేశించిన 'ఇల్లేస్వర్గం' స్లోగన్ తుడిచివేసి 'నువ్వే స్వర్గం' అనేలా కృష్ణమూర్తికి దర్శనమి వ్వాలి! అదే పార్వతి తపన. అందుకే అంత అద్భుతంగా ఈవ్స్‌లో అచ్చైనా అమ్మాయిలు పెట్టే 'బ్యూటీ బాధలు' పడుతూ తలవెనక్కి వాల్చి ఫేస్‌పేక్‌కింద ఆలోచనల ముడతలు పడకుండా వుండాలని—తాపత్రయ పడుతూ కూర్చుంది. ముఖంమీది 'ఫాక్' బిగుస్తున్న కొద్దీ పార్వతి ఆలోచనలజోరు యెక్కువ కాసాగిందేగాని తగ్గడంలేదు! 'కృష్ణమూర్తి నన్ను ప్రత్యేకంగాచూసి ఎన్నాళ్ళయింది? అసలు నేనేం చీరకట్టుకున్నా, ఏ నగపెట్టు కున్నా గమనించడం — మానేసి ఎన్నాళ్ళ యిందో!' కృష్ణమూర్తి జ్ఞాపకం రాగానే యింట్లో ఏంచేస్తూ ఉండివుంటారబ్బా! అన్న





Tel.: PALCOSILK

Phone: 2634

*Visit*

**Kancheepuram Pallavar Silk Handloom Weavers Cooperative Production and Sale Society Limited,**

No. K. P. (Spl.) 83.

*For*

**Traditional Pure and Qualities Design Silk Sarees**

**429-B, Gandhi Road, : : Kancheepuram.**

R. NALLIAH, B SC.,
*Handloom Officer/Secretary.*

C. V. RAJAGOPAL, M.L.C.,
*President.*

G. NATARAJAN,
*Vice-President.*

DIRECTORS:

V. M. CHANDRABANU
A. VAITHYALINGAM
S. V. SUBBURAMAN
S. DORAISWAMY NAIDU

ఆలోచన తలెత్తింది పార్వతి మనసులో. 'తండ్రీ కొడుకులు కలిసి ఏం తినాలని తడుమళ్ళాడుకుంటూ వుంటారు. బేబీ హాయిగా పక్కింటి ఆంటీకి మస్కాకొట్టి ఏ పరోటాలో తినేసి వుంటుంది వాళ్ళ టీమతోపాటు!" అప్రయత్నంగా చిన్నవవ్వు రాబోయింది పార్వతి పెదిమలమీదికి. 'నవ్వకండి పాస్కు పగుళ్ళొస్తుంది' అంది అమ్మాయి. ఇంత బిగుసుకున్న ముఖంమీద నవ్వేలా' అని వూరుకుంది పార్వతి. పెళ్ళయిన కొత్తలో అలా ఆఫీసుకెళ్ళి ఇలా ఫోనుచేసేవాడు కృష్ణమూర్తి ఎలా వున్నావు? అంటూ. ఇప్పుడే కద వెళ్ళారు? అప్పుడే ఏమైపోయాను?' అంటే—ఏమో 'నాకోసం ఎదురు చూస్తూ అలా గుమ్మం దగ్గిరే వుండిపోయావేమోనని' అంటూ వేళాకోళం చేసేవాడు... వూరికి వెళ్ళాలంటే బెంగపడి పోయేవాడు. వెళ్ళక తప్పకపోతే రోజుకో వుత్తరం పూటకో వుత్తరం రాస్తూండేవాడు....కాని ఏది ఆ కృష్ణమూర్తి? పిల్లల్లో బాధ్యతల వెనుక రొటీన్‌లోపడి కొత్త అవతారం దాల్చాడా? 'మరినేనూ' అనుకుంది పార్వతి. 'నేను మటుకూ నేను మటుకు రూపాంతరం చెందలేదా? ఏదీ ఆనాటి పార్వతి? ఏదీ ఆ కవ్వించి రెచ్చగొట్టి కృష్ణమూర్తిని ముప్పతిప్పలుపెట్టి మాడిన వంకాయ కూరేనా పరమాద్భుతంగా వుందని పించగల — ఆపార్వతి ఏదీఎక్కడ? అనుకుంది. ముఖాన వేసినమాస్కు ముఖవర్చస్సు పెంచడానికి. అది పెరుగుతుందో లేదోకాని ముఖం చిమచిమలాడటం ప్రారంభించింది.

'ఇక తీసేయవచ్చేమో' అనుమానంగా అడిగింది పార్వతి. 'ఇంకొక్క రెండునిమిషాలుంచండి' అంటూ అమ్మాయిలు వాళ్ళ కబుర్లలో పడ్డారు.

ఆ రెండునిమిషాలూ గడిచాక ముఖం తడిస్పాంజితో తుడిచేసింది. కళ్ళు రెస్టులో వున్నాయేమో మిలమిల్లాడుతున్నట్టు కన్పించాయి పార్వతికి. "మైగాడ్ ఇప్పుడు కృష్ణమూర్తి నా ముఖంచూసి ఏమంటాడు? 'ఏం చేశావా ముఖానికి?' అంటాడు! ఆశ్చర్యంతో అసలు మాట్లాడకుండా చూస్తూ ఊరుకుంటాడేమో" నవ్వుకుంది పార్వతి. ఏదేమైనా మనిషిలో కొత్త కదలిక కన్పించి తీరదా? మరీ జడపదార్థాన్ని చూసినట్టు చూస్తున్న మనిషికీ కొత్తముఖం షాక్‌యిస్తుందిలే!' అని పాతిక రూపాయలు అక్కడపెట్టిటాక్సీ కోసం పేవుమెంటుమీద నిలబడింది పార్వతి.

టాక్సీలో తిరుగుముఖం పట్టిన పార్వతి మనస్సుని రకరకాల ఆలోచనలు కుమ్మరిపురుగుల్లాగా దొల్చేస్తున్నాయి. కృష్ణమూర్తి యింట్లో వుంటాడా? చూస్తూనే ఏమంటాడో? అనుకుంటూ టాక్సీకి డబ్బులిచ్చేసి గుమ్మంలోకి అడుగుపెట్టింది. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

'వెంకన్నా, లచ్చీ' అంటూ 'ఎవరూ కనబడరేం?' అని అటూయిటూ చూసింది.

'అమ్మా, బాబుగారు బాబుల్ని తీసుకెళ్ళారు' అంటూనే వచ్చాడు వెంకన్న.

'అలాగా' అంటూ దీర్ఘంగా నిట్టూర్చి తిన్నగా బెడ్‌రూంలోకి వెళ్ళిపోయింది. ఎందుకో తెలియదు. విశ్రాంతిగా పడుకుని ఏడవాలనిపించింది. మంచంమీద పడుకొని ముఖాన్ని తలగడలో దూర్చింది.

ఇంతసేపూ వేసిన మాస్కు ఫలితాలూ, గొప్పదనం వృధా అయిపోతుందేమో అన్న ఆలోచన రాలేదు పార్వతికి. పది నిమిషాలేనా అయిందోలేదో 'పార్వతీ' అన్న కృష్ణమూర్తి పిలుపుకి పైకి తలెత్తింది. తనకి


TEXMO

# టెక్స్‌మో

## మోటార్, పంపు సెట్లు మోనో బ్లాక్ సెట్లు

* దీర్ఘకాల మన్నిక, దృఢనమ్మకమైనది.
* సాగుబడి నేల దృఢపరుస్తుంది విద్యుత్ ఖర్చు చాలా తక్కువ.
* ఒక సంవత్సరానికి హామీ వుంది.

ఫోన్ నెం. 73347 తయారుచేయువారు : గ్రామ్స్ : టెక్స్‌మోటార్

టెక్స్‌మో ఇండస్ట్రీస్

పార్కు రోడ్డు, విజయవాడ-1.

హెడ్ ఆఫీస్ : కోయంబత్తూరు-29.

తెలుసు-తన కళ్ళుకొత్త ఏడిస్తేచాలు ఎ( గా అయి వుబ్బిపోతాయి!

ముఖం తుడుచుకుంటూ లేచినిలబడి ది. అప్పటికే మంచం దగ్గరకు వచ్చేశాడు కృష్ణ మూర్తి.

'ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ 'ఈవ్నింగ్ కి వెళ్ళలేదా' ముద్దుగా అడిగాడు కృష్ణమూర్తి. ముఖంలో ఆశ్చర్యాన్ని దాచు కోవాలని ఎంతో తాపత్రయపడింది పార్వతి.

'నేవమకుంటూనే వున్నామ....నీకు ఏన సొప్పదపీ... రా పార్వతీ. డ్రస్ చేసుకో పోయి భోంచేసి వద్దాం....!' అంటూ ఓ స్నేహితుణ్ని తట్టినట్టు వీపుమీద అరచేతితో తట్టాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి ముఖంలోకి చూస్తూ నిల బడింది పార్వతి. 'మెనీ హేపీ రిటర్న్స్ డియర్!' అంటూ వంగి పార్వతి ముక్కు-మీద చిన్నముద్దు పడేశాడు కృష్ణమూర్తి. పార్వతి మాట్లాడక పోవడంచూసి 'ఏమైంది వేళ నీకు?' అడిగాడు.

'ఏమీ కాలేదు కృష్ణా, నాకేం కాలేదు' సంతోషానికి పార్వతికళ్ళు మళ్ళీ నీళ్ళతో నిండాయి. తన ముఖాన్ని భర్త గుండెలకు అదిమింది.

'పిల్లీ, నీకెప్పుడేనా చెప్పానా? నువ్వు ఏడ్వబోతూ నవ్వుతావే అప్పుడు చాలాముద్దొస్తావని' భార్యని కౌగిట బిగించాడు కృష్ణ మూర్తి.

నిజంగానే పాతిక రూపాయలు దండగ అయినందుకు పార్వతి ప్రాణం ఉసూరుమని దీర్ఘంగా నిట్టూర్చింది.

'పార్వతీ, నీలా ఆడారితనంలేని ఆడ దాన్ని నేనింకా చూడలేదోయ్! అందుకే నువ్వంటే నాకు ప్రేమ. పదపద. బేబీమనసు మార్చుకుని టీనాగీనాలతో సహా ఇంటిమీద పడేలోగా పోదాం' అంటూ పార్వతిని తొందర చేశాడు.

పెనం ఇస్తేనేంగాక ప్రేమించి కుటుంబం ఛానెల్ 5 గుబాళింపులు దాంట్లోనూ వున్నాయి. తృప్తిగా నవ్వుకుంటూ తనకిష్టమైన యెర్ర వెంకటగిరిచీర బైటకి తీసింది పార్వతి. □


బ్లాకుల తయారీలో విశిష్టతకు చిహ్నం

లైను బ్లాకులూ, ఫొటో బ్లాకులూ, ఒకటికి మించిన రంగుల ప్రింటింగ్

కవసరమైన కట్ కలర్, మల్టీకలర్ బ్లాకులూ

నాణ్యతకు మారుపేరుగా సకాలానికే అందిస్తుంది

కమల్ ప్రాసెస్

బ్లాక్ మేకర్స్

54, ఉస్మాన్ రోడ్, టి. నగర్,

మద్రాసు - 17.

ఫోన్ : 446260

KAMAL PROCESS

BLOCK MAKERS

త్వరలో: కమల్ ప్రాసెస్ ఆధ్వర్యాన

రమ్యా గ్రాఫిక్స్, ఆఫ్‌సెట్ యూనిట్ ప్రారంభం!